# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamlavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం :

**28.10.2020**
**విజయవాడ.**

ఈ రోజు రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి సి.పి.ఐ.(యం) తరుపున పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ వై.వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను (కరోనా, వ్యవసాయ పనులు, అధిక వర్షాలు, విద్యాసంవత్సరం ప్రారంభం) సమగ్రంగా అంచనా వేసి వివాదాలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని కమీషన్‌ను కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని తగు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు పార్టీ రాష్ట్ర కమిటీ తరుపు వ్రాతపూర్వక అభిప్రాయాన్ని కమీషన్‌కు అందజేశారు.

ఈ లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము.

**జె.ప్రభాకర్**
**ఆఫీసు కార్యదర్శి**

**తేది : 28.10.2020**

**గౌరవనీయులైన కమిషనర్ గారికి,**
**ఎలక్షన్ కమిషన్,**
**ఆంధ్రప్రదేశ్,**
**విజయవాడ.**

**విషయం : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ప్రతిపాదన ....**

పరిపాలనలో ప్రజల ముంగిటకు పాలన అందించేవి స్థానిక సంస్థలు. మన రాష్ట్రంలో అనేక కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. ఈ సంవత్సరం మార్చిలో పూర్తి కావలసిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కరోనా వ్యాధి మూలంగా వాయిదా పడింది. ఇప్పుడైనా సరైన అంచనాకు వచ్చి వివాదాలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాము. ఎన్నికల తేదీలను నిర్ణయించే ముందు వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా కరోనా వైరస్ ప్రభావం, అధిక వర్షాలు, అలాగే వ్యవసాయ పనులు, విద్యా వ్యవస్థ పున:ప్రారంభం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ఎన్నికల తేదీలను నిర్ణయించాలని కోరుతున్నాము. ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో....

(వై.వెంకటేశ్వరరావు)
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి